# సర్వీస్ రోడ్లు లేని అంబర్‌పేట ఫ్లైఓవర్

**-గోల్నాక చర్చి-అంబర్‌పేట ముఖ్రం హోటల్ వరకు**
**-నేషనల్ హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్యంతో ఆరేళ్లు కావస్తున్నా పూర్తికాని ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు**
**-బ్రిడ్జి ఇరువైపుల 30 అడుగుల చొప్పున సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ డిమాండ్**
**-1.4కి.మీలు, 4 లైన్లు, రూ.467.55 కోట్ల వ్యయం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి-163 పై అంబర్‌పేట ఫ్లైఓవర్ పూర్తయింది. గోల్నాక చర్చి నుంచి అంబర్‌పేట ముఖ్రం హోటల్ వరకు 1.4 కిలోమీటర్ల మేర నాలుగు లైన్లుగా రూ.467.55 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈ పనులను 2018లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందు కోసం 80 అడుగులుగా ఉన్న రోడ్డును 120 అడుగులకు విస్తరించారు. 281 ఆస్తులను సేకరించారు. లేన్ మార్కింగ్, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు, హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో దాదాపు బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన అధికారులు..బ్రిడ్జి ఇరువైపు 30 అడుగుల చొప్పున నిర్మించాల్సిన సర్వీస్ రోడ్డును మాత్రం విస్మరించారు.దీనిపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తీవ్రంగా స్పందించారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి కంటే సర్వీస్ రోడ్డు స్థానిక అంబర్‌పేటవాసులకు ఉపయోగమని, బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేసి చేతులు దులుపుకుంటే సహించమని, వెంటనే సర్వీస్ రోడ్డు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

అంబర్‌పేట ఫ్లైఓవర్ వద్ద సర్వీస్ రోడ్లను పూర్తి చేయలేని దృశ్యం

**ఇరుకుగా సర్వీస్ రోడ్లు..**

బ్రిడ్జి నిర్మాణం ప్రభుత్వ విభాగాలకు సవాల్‌గా మారింది. ఛేనంబర్, శ్రీరమణ చౌరస్తా మధ్య ఉన్న శ్మశానవాటిక వద్ద ఆస్తుల సేకరణ సాధ్యపడలేదు. మొదట రహదారికి రెండు వైపులా ఉన్న శ్మశానవాటికల్లో పిల్లర్లు వేసి పోర్టల్‌ఫ్రేమ్ ద్వారా వంతెన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. పిల్లర్ల నిర్మాణానికి అంగీకారం కుదరకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా పిల్లర్లతో పోర్టల్ ఫ్రేమ్ నిర్మించారు. దీంతో ఆ మార్గం ఇరుకుగా మారింది. ఒక్కో వైపు బస్సు మినహా ఇతర వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. గాంధీ బొమ్మ వద్ద వంతెన దిగేచోట ఓ వైపు 10 అడుగుల వెడల్పు కూడా సర్వీస్ రోడ్డు లేదు. ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని అధికారులు చెబుతున్నా..ఇంకా కార్యరూపం దాల్చలేదు. సర్వీస్ రోడ్ల విస్తరణ జరగకపోతే వాహనదారులకు ఇబ్బందులు తప్పవు.

**ఆరేళ్లు అయినా పూర్తికాని వైనం..**

ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసినా..సర్వీస్ రోడ్లు నేటికి అందుబాటులోకి రాకపోవడంతో వాహనదారులు, స్థానిక అంబర్‌పేట వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వాహనదారుల ట్రాఫిక్ కష్టాలను తీర్చాల్సిన అంబర్‌పేట ఫ్లైఓవర్ సమస్యలకు, ప్రమాదాలకు కారణమవుతోంది. వరంగల్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఈ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం ఇంకెన్నాళ్లు అంటూ మండిపడుతున్నారు.ఫ్లైఓవర్ ఇరువైపుల కిందిభాగంలో ఎక్కడికక్కడ గుంతలు తవ్వి వదిలేయడం వల్ల స్థానికంగా ఉండే వాహనదారులు ఈమార్గంలో ప్రయాణించి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు పనులను పూర్తిచేసి ఫ్లైఓవర్ బ్రిడ్జిని ప్రారంభించాలని అంబర్‌పేటవాసులు కోరుతున్నారు.

**సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయకపోతే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభిస్తా : ఎమ్మెల్యే కాలేరు**

సర్వీస్ రోడ్లను వెంటనే అభివృద్ధి చేయాలని, లేదంటే తామే కొబ్బరికాయ కొట్టి ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభిస్తామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆరేండ్లుగా అంబర్‌పేట ప్రజలు ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో అష్టకష్టాలు పడుతున్నారని, ట్రాఫిక్ సమస్య తీరకపోగా ఇంకా ఎక్కువైందని చెప్పారు. సర్వీసు రోడ్ల సంగతినే అధికారులు పట్టించుకోవడం లేదు.ఫ్లై ఓవర్ కింద రోడ్డు అధ్వాన్నంగా మారిందన్నారు. ముందు ఫ్లైఓవర్ బ్రిడ్జిని ప్రారంభించి, వాహనాలను దారి మళ్లించి సకాలంలో సర్వీస్ రోడ్లను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాల కోసం వెంటనే ఫ్లైఓవర్ పై నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించాలన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావులు కలిసి రావాలని కోరారు.అంబర్‌పేట ప్రజల కష్టాలు తీరాలంటే అందరం ముందుకు వచ్చి అధికారులపై వత్తిడి తేవాలని, లేదంటే వారం రోజులు చూసి తామే వాహనాలు వెళ్లేలా కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తామని హెచ్చరించారు.

# పల్లెలన్నీ..పట్నంవైపే..



**-జనసాంద్రతలో ఢిల్లీని దాటిన హైదరాబాద్**
**-ఉపాధి అవకాశాలు పెరగడంతో వలసలు**
**-రాష్ట్ర రాజధానిలో కిక్కిరిసిపోతున్న రహదారులు**
**-చదరపు కి.మీకి 18,161మంది జీవనం**
**-2031 నాటికి వృద్ధుల సంఖ్య 80శాతం పెరిగే అవకాశం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** హైదరాబాద్ జనాభా రోజురోజుకు పెరిగిపోతుంది.చదరపుకిలోమీటరుకు అత్యధికంగా 18 వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. ఇది దేశ రాజధాని ఢిల్లీ కంటే చాలా ఎక్కువ. పెరుగుతున్న పట్టణీకరణతో తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాలనుంచి వచ్చే వారితో హైదరాబాద్ నిండిపోతోంది.రాబోయే రోజుల్లో ఇది మరింత పెరగనుంది.. దీంతో వృద్ధుల జనాభా 80శాతం పెరిగే అవకాశాలున్నాయని, జనసాంద్రత ఆందోళన చెందే స్థాయిలో పెరుగుతుందని తాజాగా పలు నివేదికలు చెబుతున్నాయి. జనాభా సాంద్రతలో హైదరాబాద్ ఢిల్లీని మించిపోయింది. చదరపు కిలోమీటర్‌కు 18వేల161 ప్రజలు జీవిస్తున్నారు. మరోవైపు వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరగనుందన్న అంచనాలు, యువ జనభా తగ్గుదల ఉండనున్నట్లు నివేదికలు చెబుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్ స్ట్రాక్ట్ 2024 ప్రకారం.. ఢిల్లీలో చదరపు కిలోమీటర్ కు 11వేల313 జనాభా ఉండగా.. హైదరాబాద్ లో చదరపు కిలోమీటర్ కు 18వేల161 మంది నివసిస్తున్నారు. దేశం విషయానికి వస్తే జనసాంద్రతలో ముంబై అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ చదరపు కిలోమీటర్ కు 28వేల 508 మంది నివసిస్తున్నారు. ప్రపంచంలో అయితే అత్యధికత జనసాంద్రత కలిగిన నగరం పిలిప్పీన్స్ లోని మనీలా. ఇక్కడ చదరపు కిలోమీటర్ కు 43వేలకు పైగా జనం నివసిస్తున్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ హైదరాబాద్ అభివృద్ధి పథంలో నడుస్తుందన్న సంతోషపడ్డా.. దాని వెనకాలే నగరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తుండటంతోమౌలిక సదుపాయాలు, పబ్లిక్ సర్వీస్, గృహ నిర్మాణం వంటి సమస్యలు తలెత్తున్నాయని టౌన్ ప్లానర్లు అంటున్నారు. హైదరాబాద్లో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ సెక్టార్ దాని సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతతో పాటు, నిపుణులు, విద్యార్థులు, వ్యవస్థాపకులను ఒక అయస్కాంతంగా మారుస్తుందని నిపుణులు అంటున్నారు.

**పల్లెల్లో తగ్గుతున్నారు.**

హైదరాబాద్ జనాభా సాంద్రత పెరుగుతున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం జనాభా తగ్గుదల సమస్యలు ఎదుర్కొంటుందని నివేదికలు చెబుతున్నాయి.మరోవైపు 2031 నాటికి తెలంగాణలో జనాభా తగ్గుదల కనిపిస్తుందని జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా 0.23 శాతం పాయింట్లు తగ్గుతుందని అంచనా. యువ జనాభా తగ్గి, 40 యేళ్ల పైబడిన వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని చెబుతున్నాయి. ముఖ్యంగా 80 యేళ్లు నిండిన వారి సంఖ్య ఎక్కువగా ఉండబోతోందని, వీరి సంఖ్య ఏకంగా 80శాతం పెరుగుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఇది రాబోయే దశాబ్దాలలో తెలంగాణ ఎదుర్కొనే వృద్ధాప్య జనాభాకు సంకేతంగా కనిపిస్తోంది.

**అక్కడ వ్యవసాయంపై ప్రభావం..**

పటట్టణీకరణ ప్రభావం వ్యవసాయంపై తీవ్రంగా పడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. భూములున్న వారు సైతం పట్నానికి వచ్చి ఏదో ఒక పనిచేసుకుంటన్నారని వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో తన కొడుకులు, కూతుళ్లను చదివించడం పేరుతో హైదరాబాద్‌కు వచ్చిన వారు తిరిగి పల్లెలకు వెళ్లడం లేదని చెబుతున్నాయి. వారంతో ఒక్కడే ఏదోఒక చిన్నపాటి పనులు చేసుకుంటూ స్థిరనివాసం ఏర్పారచుకుంటున్నారు. ఇలాంటి కారణాలతో పల్లెల్లో భూములున్నా వ్యవసాయానికి దూరమువుతన్నారు.

## ముగిసిన స్టాండింగ్ కమిటీ నామినేషన్ల పరిశీలన

నామినేషన్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి, కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల నామినేషన్ల పరిశీలన ముగిసింది. మొత్తం 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎంపిక కోసం 17 నామినేషన్లు వచ్చాయి. ఇందులో ఒక్కటి కూడా తిరస్కరించబడలేదని అన్నీ సక్రమంగానే ఉన్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్, రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కాగా ఫిబ్రవరి 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఇద్దరు సభ్యులు నామినేషన్లు విత్ డ్రా చేసుకుంటే కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. లేదంటే 25న ఎన్నికలు నిర్వహించి.. అదేరోజు ఫలితాలు వెల్లడిస్తారు. 15 సభ్యుల ఎంపికకు 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు వేయడంతో బల్దియా స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి. ప్రస్తుత పాలకమండలి ఏర్పడినప్పటి నుంచి బీఆర్ఎస్-ఎంఐఎంల పరస్పర అవగాహనతో స్టాండింగ్ కమిటీలో నామినేషన్ వేసిన ఆరెండు పార్టీల అభ్యర్థులు ఏకగ్రీవం అవుతూ వస్తున్నారు. అయితే ఈసారి అధికార కాంగ్రెస్-ఎంఐఎం జతకూడడంతో ఈ రెండు పార్టీల కూటమే స్టాండింగ్ కమిటీని దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్లను విత్ డ్రా చేసుకుంటే తప్పా, స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవయ్యే అవకాశాల్లేవు. అయితే, బీఆర్ఎస్ఎ గెలిచే అవకాశం లేదు కాబట్టి నామినేషన్‌ను పార్టీ కార్పొరేటర్లు ఉపసంహరించుకుంటారని, కాంగ్రెస్, ఎంఐఎం సభ్యులు ఏకగ్రీవం అవుతారన్న వార్తలు వస్తున్నాయి.

## నిమ్స్‌ను సందర్శించిన ఇటలీ సన్ విశ్వవిద్యాలయ బృందం

**పంజగుట్ట, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):** ఇటలీలోని సన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ అల్లెసాండ్రో డెల్లా కోర్టే మరియు వారి బృందం మంగళవారం హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను సందర్శించి,మొదట నిమ్స్ కార్డియో తెరాసిక్ విభాగాదిపతి ప్రో. అంబరిష్ , వారిబృందంతో కలిసి నిమ్స్ డైరెక్టర్ నగరి భీరప్ప ను కలిసి తరువాత వార్డులో చికిత్స తీసుకుంటున్నటువంటి రోగులను కలిసి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ప్రొ. అంబిరిష్ ను అడిగి తెలుసుకున్నారు. తరువాత లర్నింగ్ సెంటర్ లో సమావేశమై అయోర్టిక్ డిసెక్షన్ మరియు అనూరిజమ్‌లతో బాధపడుతున్న రోగుల నిర్వహణకు సంబంధించి నిమ్స్ లోని సీయూటీఎస్ , అనస్థీషియా విభాగంతో ఇంటరాక్టివ్ చర్చలు జరిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ రవీంద్ర (హెచ్ఓడి, సివిటిఎస్, గాంధీ హాస్పిటల్ ), డాక్టర్ అనితా భల్లా (హెచ్ఓడి, సివిటిఎస్, ఉస్మానియా హాస్పిటల్ ), డాక్టర్ అభిజీత్ (హెచ్ఓడి, సివిటిఎస్, ఇఎస్ఐ హాస్పిటల్,హైదరాబాద్), డాక్టర్ అర్చన (కార్డియాక్ అనస్థీషియా ప్రొఫెసర్, నిమ్స్), డా. గోపాల్ (నిమ్స్ ), డా. రామకృష్ణ (నిమ్స్ ), మరియు డాక్టర్ కళాధర్ (సివిటిఎస్, నిమ్స్) పాల్గొన్నారు.

## ఆస్పత్రులు, ల్యాబ్, క్లినిక్‌లు తప్పక రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**-అర్హత కలిగిన వైద్యులు మాత్రమే వైద్య సేవలు అందించాలి**
**-రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లాలో వైద్య సేవలు అందించే అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు చట్టబద్ధంగా అర్హత కలిగిన డాక్టర్లు, రిజిస్ట్రేషన్ చేసుకొని చట్టపరమైన నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళ వారం హరిహర కళాభవన్ ప్రైవేటు ఆసుపత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఫిజియోథెరపీ, ఎక్స్రే, స్పీచ్ థెరపీ మరియు ఆయుష్ క్లినిక్, మెడికల్ డైరెక్టర్లు యజ మానులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధిగా అర్హత కలిగిన డాక్టర్లు మాత్ర మే వైద్యము నిర్వహించాలని, అర్హతకు మించి వైద్యము చేయరాదన్నారు., రోగులకు సరియైన వసతులు కల్పించాలని, అధిక ఫీజులు వసూలు చేయరాదని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి సంవత్సరము తమ సర్వీసు రేట్లు సమర్పించాలని, వాటి ప్రకారమే ఫీజులు వసూలు చేయాలన్నారు. చట్టాలను, నిబంధనలను ఉల్లంఘిస్తే ప్రైవేటు ఆసుపత్రుల పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామ న్నారు. కొందరు ఆటిజం, వెల్నెస్ సెంటర్లు, బరు వు తగ్గిస్తామని, స్పీచ్ థెరపీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వీరందరూ కూడా రిజిస్టర్ చేసుకోవాలని పరిధి దాటి వైద్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.అలాగే అన్ని ప్రైవేటు ఆసుపత్రులు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో రిజిస్టర్ కావాల ని, ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరములు విధిగా నమోదు చేయాలన్నారు, ఈసంద ర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పీసీ అండ్‌పిఎన్ డిటి యాక్ట్, ఎంపీపీ యాక్ట్, సరగోసి యాక్ట్, ఆయుష్మాన్ భారత్, ఐహెచ్ ఐపియాక్ట్ వివరముల పుస్తకాన్ని ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ బి రవీంద్ర నాయక్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ఉద్దేశ్యము, చట్టంలోని నిబంధనలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ మినహాజ్ నస్రబాది, తానా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సురేష్ గౌడ్, డాక్టర్ నౌ నిహాల్ సింగ్, డాక్టర్ మంజులరావు, నిరంజన్ రెడ్డి, డాక్టర్ సాయి కాంత్, డాక్టర్ తుకారం రాథోడ్, డాక్టర్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు

# భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**-జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి**

అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ఇలంబర్తి ఇతర అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** జాతీయ రహదారులు రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో గోల్నాక నుండి అంబర్ పేట్ వరకు సుమారు రూ.335 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫ్లైఓవర్‌కు అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ ఆర్‌అండ్‌బి జాతీయ రహదారి శాఖ యస్ఈ, జిహెచ్ఎంసి అడిషనల్ జోనల్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఫ్లైఓవర్ కు సంబంధించి అసంపూర్తి గా ఉన్న భూసేకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా యస్.ఈ ధర్మారెడ్డి మాట్లాడుతూ... ఫ్లైఓవర్ కు సంబంధించిన సివిల్ పనులు పూర్తయ్యాయని సర్వీస్ రోడ్డు వేసేందుకు వివిధ ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత పనులను కొనసాగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ గోల్నాక నుండి అంబర్ పేట్ వరకు అక్కడక్కడ అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ముస్లిం కమ్యూనిటీ పెద్దలు ఈ ప్రాంతంలో అభివృద్ధికి జరిగేందుకు సహకరించడం జరుగుతుందని అధికారులకు పూర్తి సహకారం అందిస్తానని కమిషనర్ కు వివరించారు. కొన్ని స్ట్రెచెస్‌ల నిర్మాణానికి కోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అట్టి పనులను కొనసాగించాలని కమిషనర్ ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట జాతీయ రహదారులు ఆర్ అండ్ బి యస్.ఈ ధర్మారెడ్డి, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, రఘుప్రసాద్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిసి దివాకర్, జోనల్ ఎస్ ఈ రత్నాకర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి దివాకర్,ఈఈ పాల్గొన్నారు.

# చెరువులకు మహర్దశ

**-6చెరువుల్లో పున:నిర్మాణ పనులు**
**-ఇప్పటికే డిపిఆర్‌లు సిద్ధం చేసిన హైడ్రా**
**-హెచ్ఎండిఏ నిధులతో త్వరలో టెండర్లు**
**-జూన్‌కల్లా పూర్తి చేసేలా చర్యలు**

పున:నిర్మాణంలో భాగంగా మాదాపూర్ సున్నం చెరువు నమూన

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని చెరువులకు మహర్దశ పట్టనుంది. తొలిదశలో 6చెరువుల్లో పున:నిర్మాణ పనులను చేపట్టేందుకు హైడ్రా పూనుకుంది. ఇందుకు డిపిఆర్‌లను సైతం సిద్ధం చేసింది. త్వరలో హెచ్ఎండీఏ నిధులతో టెండర్లకు వెళ్ళి జూన్ వరకు చెరువులను పున:నిర్మించేలా చర్యలు చేపట్టింది. బతుకమ్మ కుంట (అంబర్‌పేట్), బుమ్రాక్‌దాన్లా (ఓల్డ్‌సిటీ), తమ్మిడికుంట (గతంలో ఎన్ కన్వెన్షన్ ఉన్న ప్రాంతం), సున్నం చెర్వు ( గుట్టల బేగంపేట్, మాదాపూర్); నల్లచెర్వు (కూకట్‌పల్లి), నల్లచెర్వు (పెద్దచెర్వు ఉప్పల్) చెరువులను ఎంపిక చేసింది. ఇప్పటికే వీటికి సంబధించిన మ్యాప్‌ను సిద్ధం చేసింది. ముఖ్యంగా ఈచెరువుల్లో సహజ పద్ధతుల్లోనే మురుగుతో నిండిన చెరువులను మంచినీటి జలవనరులుగా తీర్చిదిద్దేందుకు హైడ్రా పూనుకుంది. మురుగు శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం, చుట్టూ వాకింగ్‌ట్రాక్ అభివృద్ధికి రూ.కోట్లలో వెచ్చించనున్నారు. పూడిక తీత, క్రమపద్ధతిలో చెరువు అడుగు భాగాన్ని చదును చేయడం, చుట్టూ కట్ట నిర్మించడం మొదటి దశలో చేస్తారు. కట్ట నిర్మాణం పూర్తయ్యాక చెరువు మధ్యలో మరో కట్ట నిర్మించి ఓ వైపున వరద నీరు, మరోవైపు మురుగునీరు నిల్వ ఉండేలా ఏర్పాటు చేస్తారు. చెరువులోకి మురుగు వ్యర్థాలను తీసుకొచ్చే అన్ని పైపులైన్లను ఓ ప్రాంతంలో లింక్ చేస్తారు. ఆ ప్రాంతం తటాకం కంటే ఎత్తులో ఉంటుంది. ఆ క్రమంలో మరో మూడు వడపోత కుంటలను ఏర్పాటు చేస్తారు. మొదటి కుంటలో చెట్లు, రెండో కుంటలో పెద్ద రాళ్లు ఉంచుతారు, మూడో కుంటలో కంకర, ఇసుక మిశ్రమాన్ని భారీగా పోస్తారు. దీంతో మురుగునీరు చెట్ల మధ్య నుంచి ప్రవహిస్తూ రాళ్లు, కంకర, ఇసుక, వేర్వేరు మొక్కలను దాటుకుంటూ వెళ్లిన నీరు పరిశుభ్రంగా మారుతుంది.

**బయటపడ్డ బతుకమ్మకుంట..మోకాళ్ల లోతు మట్టిలో గంగమ్మ పరవళ్లు..**

బతుకమ్మ కుంట బతికే ఉందని స్థానికులు తెగ సంబరపడుతున్నారు. మంగళవారం బతుకమ్మకుంటలో మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ బయటకొచ్చింది దీంతో స్థానికులలో ఆనందం పెల్లుబికింది. ఆనవాళ్లను కోల్పోయిన చెరువుకు ప్రాణం పోయమని స్థానికులు హైడ్రాను ఆశ్రయించిన విషయం విధితమే. దీంతో అక్కడి ముల్ల పొదలను తొలగించి తవ్వకాలు చేపట్టిన హైడ్రాకు గంగమ్మ స్వాగతం పలికింది. దశాబ్దాలుగా నింపిన మట్టిని మొత్తం తొలగిస్తే చెరువు కళకళలాడుతుందని స్థానికులు చెబుతున్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి హిమాయత్ నగర్ తహసిల్దార్ కార్యాలయంలో గాంధీనగర్, కవాడీగూడ, రామ్‌నగర్ డివిజన్‌లకు చెందిన 31 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం స్థానిక తహసిల్దార్ డీ సంధ్యారాణి తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, డిప్యూటీ తహసీల్దార్ రఘు విష్ణు కుమార్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శంకర ముదిరాజ్, మీడియా ఇన్చార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నేతలు కళ్యాణ్ నాయక్, పి సుధాకర్, కవాడిగూడ డివిజన్ కార్యదర్శి సాయి కృష్ణ, రాజశేఖర్ గౌడ్, ఎస్టీ ప్రేమ్, దేవేందర్ నాయక్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

### జానపద కళాకారులకు శివరాత్రి ప్రదర్శనలు ఇప్పించాలి

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** జానపద కళాకారులకు వృత్తి పోయి ఉపాధి కోల్పోయి దయనీయ స్థితిలో ఉన్న జానపద వృత్తి కళాకారులకు శివరాత్రి జాగారం సందర్భంగా జానపద కళలు ప్రదర్శించే అవకాశం కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేస్తూ గొడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బుధవారం 18 బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జానపద వృత్తి పరిరక్షణ జాక్ అధ్యక్షుడు మురళీధర్ దేశ్పాండే మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం డిపిఆర్ఓ కింద కళాకారులకు జీవనభృతి కల్పించారు. తెలంగాణ వచ్చినప్పుడి నుండి జీవనభృతి లేదు, కళాకారులకు గుర్తింపు కార్డు లేవు, పింఛన్లు, ఇండ్లు లేవు రవింద్రభారతి అగ్రహారంగా మారిందన్నారు. తక్షణమే తెలంగాణ జానపద అకాడమీ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలో యక్షగాన జానపద కళాకారుల పై సమగ్ర సర్వే చేయాలని రవింద్రభారతి జానపద కళాకారులకు ప్రదర్శనలకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జానపద కళాకారులకు 500 కోట్లు కేటాయించాలని అకాడమీ చైర్మన్ ఎర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసి దగాపడ్డ కళాకారులంతా రోడ్డెక్కాల్సిందే ఆందోళనకు సిద్ధం గావలంటూ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ పబ్లిక్ సెన్సార్ బోర్డు చైర్మన్ వి.రామకృష్ణ రెడ్డి జానపద మీడియా ఇంచార్జీ సిహెచ్ సుధాకర్ బ్రాహ్మణి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన రాష్ట్ర నేత నరేందర్

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలసి బోకె అందచేస్తున్న కొమ్ముల నరేందర్

**బేగంబజార్, ఫిబ్రవరి 18ప్రభాతవార్త:** దశాబ్దాల వివక్షను నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి దేశానికి స్ఫూర్తినిచ్చేలా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బిఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు, బాబు జగ్జీజీవన్‌రాం ఎడ్యుకేషనల్ సొసైటి చైర్మన్ కొమ్ముల నరేందర్ మర్యాద పూర్వంగా కలిశారు. ఈసందర్భంగా కెసిఆర్‌కు మెమెంటోను అందచేశారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మహకుంభ మేళాలో కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

కుంభమేళాలల్లో సూర్య నమస్కారం చేస్తున్న బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

**అప్జల్‌గంజ్, ఫిబ్రవరి 18ప్రభాతవార్త:** ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంబ్ మేళాలో జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్‌రాకేష్ జైస్వాల్ మంగళవారం స్నానం చేసి సూర్య నమస్కారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అధిత్యనాథ్ కుంబ్ మేళాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. అక్కడ అన్నివిభాగాలతో అధికారులతోపాటు పోలీసులు చేస్తున్నసేవలు బేషిగా ఉన్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడేది సాంస్కృతిక సంస్థలే

సభలో ప్రసంగిస్తున్న దైవజ్ఞశర్మ, చంద్రశేఖర్, రామాచారి, విజయలక్ష్మి తదితర అతిథులు

**నాంపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** సమాజంలో మన సంస్కృతి, సంప్రదాయాలు కళలను పెంచిపోషించి కాపాడేది ప్రముఖంగా సాంస్కృతిక సంస్థలేనని, వాటికి చేయూత అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో సహా మనందరిపైనా ఉందని ప్రముఖ సంఖ్యాశాస్త్రజ్ఞుడు, సరస్వతీదేవి ఉపాసకుడు దైవజ్ఞశర్మ అన్నారు. ఆర్కా గ్రూప్ సౌజన్యంతో రాగా ఆర్ట్స్ కల్చలర్స్, శ్రీరామ సాంస్కృతిక సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కళాపోషకుడు కెఈ రాజు నేతృత్వంలో రాజువయ్యా మహారాజువయ్యా శీర్షికన బొగ్గలకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవుపల్లి రామానుజరావు కళామందిరంలో వీనులవిందుగా సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దైవజ్ఞశర్మ గౌరవ అతిథులు ప్రముఖ సంగీత దర్శకుడు, గురువు కె.రామాచారి, నేపథ్య గాయని విజయలక్ష్మి, చంద్రేశకర్ గొర్తి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రారంభించి కార్యక్రమాన్ని ప్రసంగించారు. కెఈ.రాజు ఒక గొప్ప గాయకుడుగా సాంస్కృతిక కళారంగానికి చేస్తున్న విశేషసేవలను, తోటి గాయనీగాయకులతో కలిసి జన్మదినాన్ని జరుపుకోవడం అభినందనీయమన్నారు. సినీసంగీత విభావరిలో ప్రముఖ వర్ధమాన గాయకులు బాలకామేశ్వరరావు, వినోద్‌బాబు, వైఎస్. రామకృష్ణ, శశికళాస్వామి, సురేఖామూర్తి, శారదాపవన్, అనురాధ తదితరులు ఆణిముత్యాల్లాంటి గీతాలను సుమధురంగా ఆలపించి తన్మయుల్ని చేశారు.

# ఎన్ఐఆర్‌డిపిఆర్ ఉద్యోగులు నిరసన

**-ఇన్‌స్టిట్యూట్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్**
**-సేవ్ ఎన్ఐఆర్‌డిపిఆర్, సేవ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్లకార్డుల ప్రదర్శన**

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

**అత్తాపూర్ ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్‌లో ఇన్‌స్టిట్యూట్‌కు నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని పలువురు ఎన్ఐఆర్‌డిపిఆర్ ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాజేంద్ర నగర్ ఎన్ఐఆర్‌డిపిఆర్ లో ఉద్యోగులు నిరసన దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్ఐఆర్‌డిపిఆర్ గెట్ ముందు ఉద్యోగులు కూర్చొని తమ సంస్థకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సేవ్ ఎన్ఐఆర్‌డిపిఆర్..సేవ్ రూరల్ డెవలమెంట్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు ఉద్యోగస్తులు మాట్లాడుతూ....65 సంవత్సరాలుగా, ఎన్ఐఆర్‌డిపిఆర్ గ్రామీణాభివృద్ధిలో మార్గదర్శక శక్తిగా ఉందని పంచాయతీ రాజ్ సంస్థలు (పిఆర్ఐ), ప్రభుత్వ అధికారులు, ఎన్‌జిఓలు మరియు గ్రామీణాభివృద్ధి నిపుణులకు క్లిష్టమైన శిక్షణ మరియు విధాన మద్దతును అందిస్తోందని అలాంటిది 202526 కేంద్ర బడ్జెట్‌లో ఇన్స్టిట్యూట్ కోసం జీరో బడ్జెట్ కేటాయింపు దాని భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టివేస్తుందని వాపోయారు. దాని శ్రామికశక్తిని మాత్రమే కాకుండా గ్రామీణ సాధికారతకు అవసరమైన వేలాది శిక్షణా కార్యక్రమాలను కూడా ప్రమాదంలో పడేస్తుంది. సేవ్ ఎన్ఐఆర్‌డిపిఆర్, సేవ్ రూరల్ డెవలప్‌మెంట్, డోంట్ అబాండన్ రూరల్ ఇండియా అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య నిర్ణయాన్ని ఖండిస్తున్నామని. చాలా మంది ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రతపై తీవ్ర భయాన్ని మరియు ఆవేదనను వ్యక్తం చేశారు, జీతాలు, వైద్య ప్రయోజనాలు మరియు భత్యాలు అన్నీ ప్రమాదంలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోని కేంద్ర బడ్జెట్‌లో ఇన్‌స్టిట్యూట్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డా. జ్యోతిస్ సత్యపాలన్ ప్రొఫెసర్ఉపాధ్యక్షుడుడా. సి. ధీరజ అసోసియేట్ ప్రొఫెసర్‌జనరల్ సెక్రటరీడాక్టర్ రాజేష్ కుమార్ సిన్హాఅసిస్టెంట్ ప్రొఫెసర్‌జాయింట్ సెక్రటరీడా. సి. కతిరేసన్‌అసోసియేట్ ప్రొఫెసర్‌కోశాధికారిడాక్టర్ శ్రీనివాస్ సజ్జా అసిస్టామ్ ప్రొఫెసర్‌ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డా. చిన్నదురయ్య, అసోసియేట్ ప్రొఫెసర్‌డా. సి. హెచ్. రాధికా రాణి అసోసియేట్ ప్రొఫెసర్‌డా. పార్థ ప్రతిమ్ సాహుఅసోసియేట్ ప్రొఫెసర్‌ప్రత్యూస్న పట్నాల్క్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాడాక్టర్ అనురాధ పల్లా అసిస్టెంట్ ప్రొఫెసర్‌డాక్టర్ రత్న భుయాన్‌తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ ప్రజలకు అండగా ఉంటా : కూన శ్రీశైలం గౌడ్

కూన శ్రీశైలం గౌడ్‌కు సమస్యలు వివరిస్తున్న దుండిగల్ గ్రామ ప్రజలు

**పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద దుండిగల్ గ్రామ ప్రజలు కలిసి వారి సమస్యలను వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453,454 లలో ఆర్టిఓ ఆఫీస్ ఏర్పాటు కోసం కేటాయించిన 40 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు మాకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇపిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసారన్నారు. దుండిగల్ గ్రామ ప్రజలు, రైతులు తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామ ప్రజలు రైతులు అధైర్యపడవద్దు, మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమస్యను మన ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్, మాజీ ఎంపీటీసీ బండారి మహేష్, మాజీ వార్డు సభ్యులు పిట్లా నాగార్జున, చెల్కల్ లక్ష్మణ్, పిట్లా సత్యనారాయణ, నాయకులు ఆకుల ప్రేమకుమార్ పటేల్, దొంతి మహేశ్ ముదిరాజ్, తలారి రాజకుమార్ ముదిరాజ్, కావాలి శశి కుమార్, పండగ శ్రీశైలం ముదిరాజ్, చినంగి మల్లేష్, ఉప్పరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**26 నుండి మార్చి 6వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు**

జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ గోపురానిన నీతితో శుద్ధి చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 26 నుండి మార్చి 6వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం 7 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిలీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు వెల్లడించారు. ఈనెల 26వ తేదీన ధ్వజారోహణం(మేష లగ్నం) పెద్దశేష వాహనం, 27న చిన్నశేష వాహనం, హంస వాహనం, 28న సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం, మార్చి 1వ తేదీన కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, 2న పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం) గరుడ వాహనం, 3న హనుమంత వాహనం గజ వాహనం, 4న సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, 5న రథోత్సవం అశ్వవాహనం, 6న చక్రస్నానం ధ్వజావరోహణం, ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 7న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగం జరుగనుందని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కథలు నిజ జీవితం ప్రతిబింబాలు : బైసా దేవదాస్

**-సాంస్కృతికరంగంలో భీష్మాచార్యులు శిరోమణి వంశీరామరాజు**
**-కస్తూరి అలివేణి రచించిన 'ప్రతిబింబాలు' కథల సంపుటి ఆవిష్కరణ,**

కస్తూరి అలివేణి రచించిన 'ప్రతిబింబాలు' కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఓలేటి పార్వతీశం, వంశీ రామరాజు, అత్తలూరి విజయలక్ష్మి తదితరులు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కథలు నిజ జీవితం ప్రతి బింబాలే నని నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు అన్నారు. మంగళవారం రాత్రి వంశీ ఆర్ట్ థియేటర్స్, లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో కస్తూరి అలివేణి రచించిన 'ప్రతిబింబాలు' కథల సంపుటి ఆవిష్కరణ, కళాబ్రహ్మ, శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు–డాక్టర్ తెన్నేటి సుధాదేవిలకు అంకితోత్సవ సభ మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వేదిక అధినేత్రి, ప్రముఖ రచయిత్రి ఆత్తలూరి విజయలక్ష్మి నిర్వహణలో జరిగింది. బైసా దేవదాస్ మాట్లాడుతూ వాస్తవికవున్న కథలు కాల పరీక్షకు నిలబడతాయి అని అలువేణి చెప్పిన కథలు సమాజం లో జరిగే సంఘటనలను అద్దంలో చూపాయి అని ఉదహరించారు. నిజజీవితంలో నుండి వచ్చిన కథలే నిలబడతాయని, నిజజీవితాన్ని భాగా అధ్యయనం చేయగలిగితే కథలను గొప్పగా రాయగలుగుతామని, ఆలోచనాశక్తిని పెంచే విధంగా మనిషిలో మార్పు వచ్చే విధంగా గొప్పగా పనిచేస్తాయన్నారు. అంకితం తీసుకున్న వంశీ దంపతులు సాంస్కృతిక సాహిత్య రంగాలకు రెండు కాళ్ళు అని అభివర్ణించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ సాంస్కృతికరంగంలో భీష్మాచార్యులు శిరోమణి వంశీరామరాజు అని అన్నారు. రామరాజు కార్యనిర్వహణలో తెరవెనుక రామరాజు సతీమణి తెన్నేటి సుధాదేవి ఎంతో విశేషంగా సేవలందిస్తున్నారన్నారు. రచయిత్రిగా, కవయిత్రిగా, తెలుగు అకాడమి డిప్యూటీ డైరెక్టర్ గా తన స్థానాన్ని గొప్పగా నిర్వహించారన్నారు. అటు సాంస్కృతికరంలో రామరాజు, ఇటు సాహిత్యరంగంలో తెన్నేటి సుధాదేవి ఎంతో గొప్పగా రాణిస్తున్నారని, వారిరువురు పుణ్యదంపతులు అని ముందుతరాలకు అనుసరణీయ మార్గాన్ని నిర్దేశించారన్నారు. కస్తూరి మాటకు సార్థకతను కల్పించింది ఎవరంటే కస్తూరి అలివేణి అని అన్నారు. ఆమె రాసిన రచలన్నీ సరళంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్ మాట్లాడుతూ ఇందుకు మంచి కథలను అందించిన కస్తూలి అలివేణి అభినందనీయురాలన్నారు. రచయిత్రి శైలజామిత్ర, వంశీ మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 'ఝుమ్మంది నాదం' పేరుతో కళాతపస్వీ కె.విశ్వనాథ్ చిత్రాలలోని 'పాటకు పట్టాభిషేకం' పేరుతో గాయనీ గాయకులు వైఎస్.రామకృష్ణ, తుషార నిలయ, సాయి మేఘన తదితరులు పాడిన పాటలు అందరిని అలరించాయి. అంతకుముందు సాయి అర్చన జోస్యుల(కెనడా) నిర్వహించిన స్వాగత నృత్యం అందరిని ఆకట్టుకుంది. లలిత నేమాన నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా సుధామయి వ్యవహరించారు. లేఖిని సంస్థ అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి స్వాగతం పలుకుతూ సంస్థల కార్యక్రమాలు పరిచయం చేశారు.

### పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు
**-డిసి రవి కుమార్**

**అత్తాపూర్ ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి శుభ్రత పట్ల నిర్లక్ష్యం వాయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాను రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవికుమార్ పేర్కొన్నారు. పారిశుధ్య మెరుగుదల పై ఎఎంహెచ్ఓ, ఎస్ఎస్, ఎస్ఎఫ్ఎలు రాంకీ బృందంతో డి సి సమీక్షా సమావేశం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు.

### నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిజాంపేట్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మయూరి నగర్ సబ్‌స్టేషన్ 11కేవీ కేటీఆర్ కాలనీ ఫీడర్‌లో నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు రాఘవ రెడ్డి కాలనీ, నారాయణరెడ్డి కాలనీ, శ్రీనివాస కాలనీ, కేటీఆర్ కాలనీ, బాలాజీ హిల్స్ కాలనీ, ఫేజ్ 2 బ్లాక్ 1,2,3, బాలాజీ అడోబ్ అవెన్యూ, బాలాజీ ఆదర్శ్ ప్రాంతాలతో పాటు 11కేవీ మల్లంపేట, ఏసీ టైర్ ఫీడర్‌లలో నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు శ్రీ హోమ్స్, బ్లాక్ డైమండ్ కాలనీ, కేఆర్‌సీఆర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

# రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ

**-శరవేగంగా కొనసాగుతున్న పనులు**
**-రైల్ ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్ ప్రయాణికులకు ప్రత్యేక ద్వారాలు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే 720 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టును చేపట్టింది. ఇందులో భాగంగా స్టేషన్ ఆవరణలో సివిల్ పనులు జరుగుతున్నాయి. రైల్వే స్టేషన్ భవనాన్ని ఇటీవల కూల్చివేశారు. నూతన భవనం నిర్మించేందుకు పనులు జరుగుతున్నాయి. రైల్ ప్రయాణికులకు భద్రత కల్పిస్తూ ఎలాంటి ఆ సౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. రైల్ ప్రయాణికులు స్టేషన్‌లోకి వెళ్లేందుకు బయటికి వచ్చేందుకు ద్వారాలలో రాకపోకలకు సమర్థవంతగా నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేఎషన్‌లో రద్దీని క్రమబద్ధీకరించడానికి చర్యలు చేపట్టారు. ప్లాట్ ఫారం 1 నుంచి 10 వరకు రైళ్లలో పయాణించే ప్రయాణికుల కోసం, చివరి నిమిషంలో పరుగెత్తకుండా ఆయా ప్లాట్ ఫారాలకు సులువుగా వెళ్లడానికి ప్లాట్ ఫారాలను ముందుగానే ఎంపిక చేస్తున్నారు. దివ్యాంగులకు ప్రత్యేక కోచ్‌లను ఏర్పాటు చేశారు. మహిళా ప్రయాణికులకు సురక్షితమైన పరిస్థితిని కల్పించడం కోసం సి.ఆర్.పి.ఎఫ్.శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా స్టేషన్‌లో ఎప్పటికప్పుడు అగ్నిమాపక తనిఖీలు చేపడుతున్నారు. ఆర్.పి.ఎఫ్.హెల్ప్‌లైన్‌కు 139 నెంబర్‌కు సంప్రదించాలని రైల్వే అధికారులు సూచించారు.

## మంచినీటిలో ప్రెజర్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు

**-గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్**

వివరాలు అడిగి తెలుసుకుంటున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లో మంచినీటి లోప్రెజర్ సమస్యకు త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. మంగళవారం డివిజన్‌లోని ఆంధ్రకేఫ్ చౌరస్తా సమీపంలోని బి.ఎన్ రెడ్డి వీధి లోని స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, జలమండలి అధికారులతో కలిసి మంగళవారం బస్తీలో పర్యటించారు. మంచినీటి లోప్రెషర్ సమస్య వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున సమస్యను అధిగమించేందుకు నూతన పైప్ లైన్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని వాటర్ వర్క్ డిజిఎం కార్తీక్ రెడ్డికి సూచించారు. డివిజన్ లో తీవ్రతరంగా మారిన మంచినీటి లోప్రెషర్ సమస్యను ప్రత్యేక దృష్టి వహించి పరిష్కరించాలని సూచించారు. సేవరేజీ సమస్యపై ఇదివరకే బి.ఎన్ రెడ్డి బస్తి వాసులు చేసిన ఫిర్యాదుకు మేరకు నూతన సేవరేజీ పైప్ లైన్ ఏర్పాటుకు నివేదిక సమర్పించామని, మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్‌వినయ్ కుమార్ వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్, వర్క్ ఇన్స్పెక్టర్ శంకర్, బీజే పీ నేతలు ఆనంద్ రావు, అరుణ్ కుమార్, జ్ఞానేశ్వర్, పాల్గొన్నారు.

## పాతబస్తీలో టిడిపి పటిష్టతకు నాయకులు కృషి చేయాలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్క నర్సింహులు టిటిడిపి పోలిటి బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్‌లు కలిసి పాతబస్తీ టిడిపి నాయకులు ఎం.రవీందర్ గౌడ్, మహ్మద్ అహ్మద్ షరీఫ్‌లను అభినందిస్తున్న దృశ్యం

**చార్మినార్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** పాతబస్తీలో టిడిపి పటిష్టత కోసం నాయకులు కృషి చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్క నర్సింహులు తెలంగాణ తెలుగు దేశం పార్టీ పోలిటి బ్యూరో సభ్యులు ఎం. అరవింద్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి కోఆర్డినేటర్ నాగు నగేష్, సభ్యులు అన్వర్ హుస్సేన్‌ల ఆధ్వర్యంలో సీనియర్ టిడిపి నాయకులు మహ్మద్ అహ్మద్ షరీఫ్, ఎం.రవీందర్ గౌడ్‌లు బహదూర్‌పుర నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్క నర్సింహులు టిటిడిపి పోలిటి బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్‌లు కలిసి వారికి శాలువ కప్పి అభినంధించారు. సీనియర్ టిడిపి నాయకులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ దూద్ బౌలి, మహరాజ్‌గంజ్‌తో పాటు పలు ప్రాంతాలలో 427 మంది టిడిపి సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. సీనియర్ టిడిపి నాయకులు మహ్మద్ అహ్మద్ షరీఫ్, రవీందర్ గౌడ్, ఎం.భార్గవ్ గౌడ్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కరెంటు మీటర్లు ఇవ్వాలని ఏడిఇకి వినతి

వట్టినాగులపల్లి పేద ప్రజలకు కరె

## వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న రంగరాయ ప్రసాద్

**నిజాంపేట్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ తన వంతు సహాయంగా రూ.50,000లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అష్టలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్టలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు, సిహెచ్ లింగయ్య, రామ లక్ష్మారెడ్డి, వరికుప్పల దశరథ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ..

**పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

టిపిసిసి లేబర్ సెల్ ఆధ్వర్యంలో ఐఎన్టియూసీ (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) జాతీయ అధ్యక్షుడు ,(ఐటియూసీ) ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యులు, ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు డా. గొంగళ్ల సంజీవరెడ్డి 95వ జన్మదినం సందర్భంగా సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంబాగ్ ప్రకాష్ గౌడ్ (చైర్మన్ లేబర్ సెల్ ), సుజీత్ గాంధీ, కాందాడి సుదర్శన్ రెడ్డి, సప్పిడి భాస్కర్, కూన భరత్ గౌడ్, చంద్రయ్య గౌడ్, శివ నారాయణ, ఆయిల శ్రీధర్ గౌడ్, ఎండీ నయీమ్, నాగ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సిఎంకు వినతి

ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తః** కంటోన్మెంట్ లోని రక్షణ శాఖ భూములను ఎక్స్ ఛేంజ్ చేసి కంటోన్మెంట్ బస్తీలలోని పేదలకు ఆ భూములలో పట్టాలు ఇప్పించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు కట్టించే ఏర్పాటు చేయాలని, దీని ద్వారా దాదాపు 10 వేల కుటుంబాలు లబ్ది పొందుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే శ్రీగణేష్ వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వినతి పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఈ దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని శ్రీగణేష్ తెలిపారు.

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థికి ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ దిడ్డి సుధాకర్

**సైఫాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటి చేస్తున్న ప్రముఖ సంఘ సేవకుడు, విద్యావంతుడు, స్వతంత్ర అభ్యర్థి మహ్మద్ ముస్తాఖ్‌ఆలీకి ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ముస్తాఖ్‌ఆలీ చేసిన సేవలను గురి ంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అధిష్టాన వర్గం మద్దతు ఇచ్చిందని చెప్పారు. విద్యావంతుడు, ప్రముఖ సంఘ సేవకులైన ముస్తాఖ్‌ఆలీ విజయం సాధిస్తే ప్రజలకు సేవలు చేయగలుతారనే గట్టి నమ్మకం తమకు ఉందని స్పష్టం చేశారు. ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ కాంగ్రెస్ పార్టీ కారణం ఓడిపోవడం జరిగిందని, కాని నైతికంగా విజయం సాధించిందని, తమ పార్టీకంటే కొద్ది శాతం ఓట్లతో మాత్రమే బిజెపి గెలిచిందని, తమకు ఓట్ల శాతం తగ్గలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మహ్మద్ ముస్తాఖ్‌ఆలీ మాట్లాడుతూ నిజాయితిగల అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తాను విద్యావంతుడనని, కులాలు, మతాలతో తనకు సంబంధం లేదని, ప్రజలకు సేవలు అందించే అవకాశాన్ని పట్టభద్రులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు లక్ష్యానాయుడు, యమునగౌడ్, జావీద్ పాల్గొన్నారు.

## సిపిఐ వేసిన బస్తీలు ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండిపోతారు

**న- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్**

స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఐ శ్రేణులు

**జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

సిపిఐ వేసిన బస్తీలో ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండిపోతారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. మంగళవారం సిపిఐ కుత్బుల్లాపూర్ మాజీ మండల కార్యదర్శి గిరి నగర్, జగద్గిరిగుట్ట, గూడెంమెట్, మక్దుం నగర్, లెనిన్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లాంటి అనేక బస్తీలను నిర్మించినటువంటి కామ్రేడ్ సత్తయ్య ఏడవ వర్ధంతిని గుబురుగుట్టలో ఉన్న వారి స్మారక స్థూపం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ యేసు రత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..కామ్రేడ్ సత్తయ్య కామ్రేడ్ నాగయ్యలు కలిసి ఎన్నో బస్తీలు నిర్మించారని వారి నిస్వార్థ పోరాట ఫలితమే నేడు వేలాదిమంది ఇక్కడ నివసించడానికి కారణమైందని అన్నారు. అనంతరం ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరి నాథ్, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు రాములు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయకత్వం వహించారు. శాఖ కార్యదర్శి యాకూబ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మల్లేష్, శ్రీ మల్లయ్య, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ చికెన్ పరిశ్రమపై కఠినంగా చర్యలు తీసుకోవాలి

**-జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన యుగంధర్‌గౌడ్**

**సైఫాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రాథమిక హక్కులు, పర్యావరణ చట్టాలు, ప్రజారోగ్య భద్రత విషయంలో తీవ్ర ఉల్లంఘనకు పాల్పడుతున్న స్నేహ చికెన్ పరిశ్రమ అరాచకాలపై వెంటనే జోక్యం చేసుకుని మానవ హక్కులను కాపాడాలని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలోని మానవ హక్కుల కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడుతున్నదని, అనధికారిక నీటి వెలికితీత, ప్రభుత్వ భూమి అక్రమణ, పర్యావరణ కాలుష్యంతో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతూ స్థానిక రైతులు, నివాసితులు, అట్టడుగు వర్గాలకు ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. బాధిత వ్యక్తులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, అందువల్లనే నేడు జాతీయ మానవ హక్కులకు కమిషన్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించడం, జీవనోపాధి, స్వచ్ఛమైన నీరు, కాలుష్య రహిత వాతావరణం ప్రాథమిక హక్కులను స్నేహ చికెన్ పరిశ్రమ ఉల్లంఘించిందని చెప్పారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకుని విచారణ జరిపి బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కాలుష్య కోరల్లో తాండాలు

**-పట్టించుకోని పిసిబి అధికారులు**
**-తాండావాసులతో కలిసి పోరాటానికి సిద్ధం : మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్**

తాండా సమీపంలో గుట్టగా ఉన్న డంపింగ్ యార్డు

తాండా పరిసరాలు వాయుకాలుష్యంతో నిండిన దృశ్యం

**దుండిగల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** వాయు కాలుష్యం..ఘాటైన వాసనలతో గత కొన్నేళ్ళుగా ఉక్కిరి బిక్కిరి అవుతున్నాము. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పిసిబి అధికారులు పట్టించుకోవడం లేదు. తాండావాసులతో కలిసి పోరాటానికి సిద్ధం అవుతున్నట్లు మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్ స్పష్టం చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి కోసం మాపూర్వీకులు పట్టణాలకు, గ్రామాలకు దూరంగా వ్యవసాయ భూముల వద్ద తాండాలను ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతుండేవారు. కాలక్రమేనా నగరం విస్తరిస్తూ గ్రామాలకు వరకు చేరుకుంది. ఈక్రమంలో మాతాండాలకు సమీపంలో రాంకీ వేస్ట్‌మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం సమయంలో అభ్యంతరాలు వ్యక్తం చేశాము. అందుకు వారు అనేక హామీలు ఇచ్చి మరిచిపోయారు. ప్లాంటు ఏర్పాటుకు ముందు పేర్కొన్నట్లు కాకుండా రాంకీ సంస్థ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది. కంపెనీ వ్యర్థాలను శుద్ధి చేసి మట్టిలో చేస్తాము అని తెలిపి ఒక్కొల్యాండ్ ఫిల్ కనీసం 60 ఫీట్లు వేస్తున్నారు. 6అంతస్థులకు వరకు గుట్టలాగ పేర్చడంతో తీవ్ర దుర్గంధం వెలువడుతుంది. భూగర్భ జలాలు కాలుష్యంతో నిండి పోయాయి. దీనికి తోడు వివిధ ప్రాంతాల నుండి కెమికల్ వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా రాత్రుళ్ళు తాండాల సమీపంలో అక్రమంగా డంపింగ్ చేస్తున్నారు. దీంతో తాండావాసులు వాసులు అనారోగ్యాల భారీన పడుతున్నారు. చుట్టూ పది కిలోమీటర్ల మేర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పరిశ్రమల కాలుష్యంకు తోడు డంపింగ్‌యార్డు ఏర్పాటు సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. ఈవిషయమై పిసిబి అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదు. గిరిజన బిడ్డల ప్రాణాలకు విలువ లేకుండా పోయింది. బడాబాబుల ఒక్క మాటకు కదిలే యంత్రాంగాన్ని పేదల సమస్యలకు పట్టడం లేదు. విషయమై గ్రీన్‌ట్రిబ్యూనల్‌కు ఫిర్యాదు చేస్తాము.

ప్రజలకు ప్రాణసంకటంగా మారిన రాంకీపై చర్యలకు చేపట్టడం, డంపింగ్‌యార్డు మూసివేసే వరకు తాండా వాసులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మజ్దూర్ యూనియన్ నిరాహార దీక్ష

నిరాహార దీక్షలో పాల్గొన్న ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, ఇతర నాయకులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తః** మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్ నిలయం ముందు మజ్దూర్ యూనియన్ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు పెండింగ్ లో ఉన్న రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనీ జోనల్ జనరల్ మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జనరల్ సెక్రెటరీ శంకర్ రావు మాట్లాడుతూ రైల్వేలో ఖాళీలు భర్తీ చేయాలని, రన్నింగ్ స్టాఫ్ డీఏ కి అనుగుణంగా అలావెన్స్ పెంచాలని, ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్ అలావెన్స్ పెంచాలని, బ్రిటిష్ కాలం నాటి మ్యానువల్స్ మార్చి ఇంజినీరింగ్ కార్మికులపైన పని భారం తగ్గించాలని, ఇంజినీరింగ్‌లో పని చేస్తున్న మహిళలకు ఇతర డిపార్ట్మెంట్ లోకి ట్రాన్స్ఫర్ అయ్యే అవకాశం కల్పించాలని కోరారు. అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, తక్షణమే పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, కోశాధికారి సరోజినీ రెడ్డి, ఏజీఎస్ లు రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భారటే, డివిజనల్ సెక్రెటరీలు రవీందర్, సంజీవయ్య, బుచ్చి రెడ్డి, కృష్ణ, డివిజనల్ ప్రెసిడెంట్‌లు వరప్రసాద్, ఖాజబాబ, కోశాధికారి నర్సింహా రెడ్డి, సిసియాస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, వైస్ ప్రెసిడెంట్ రాం మోహన్, యుగంధర్, సమయ్య, రాజేందర్, అంజియాదవ్, సాంబ శివుడు, ఎలందర్, సధానందం, శ్రీనివాస్ యాదవ్, బాలముని, ముకుందం, జానీ, వేద ప్రకాష్, వినయ్,శ్రీనయ్య, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** పేదింటి ఆడపిల్లల వివాహకానుకగా ప్రభుత్వం అందచేస్తున్న షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లబ్ధిదారులకు అందచేశారు. మంగళవారం అంబర్‌పేట లోని ఎస్ఆర్‌జి ఫంక్షన్‌హాల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 119 మందికి షాదీముబారక్, 75 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను మొత్తం 194 మంది లబ్ధి దారులకు లక్షా నూటపదహారు రూపాయల చొప్పున చెక్కులను ఆయన అందచేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బాగ్ అంబర్‌పేట్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి, అంబర్‌పేట్ ఎమ్మార్వో బి.వీరబాయి మరియు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో జరిగిన హై లైఫ్ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## నిరుపేదలకు పిసిలు అందజేయాలి

పీసీల కోసం మారేడ్‌పల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బస్తీ నాయకులు చిన్న వీరయ్య, రౌతు రాజయ్య తదితరులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు (పీసీలను ) అందజేయాలని కోరుతూ మంగళవారం మారేడ్‌పల్లి తహశీల్దార్ బీమయ్య గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. బస్తీలో సర్వే నిర్వహించి స్థానికంగా ఉన్న అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లుకానీ, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మించి ఇవ్వాలని, లేని పక్షంలో పొజిషన్ సర్టిఫికెట్‌లు అయినా జారీ చేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ అసెంబ్లీ బిజెపి ఎస్సీమోర్చా కన్వీనర్ చిన్న వీరయ్య, బస్తీ నాయకులు రౌతు రాజయ్య, ఎస్.బాల్‌నర్సింహ్మ, బి.నర్సింహ్మ,పాషా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి : ఇన్‌స్పెక్టర్ నరేశ్

విద్యార్థులు మారకద్రవ్యాలపై అవగాహన నిర్వహిస్తున్న గోపాలపురం సిఐ నరేశ్ తదితరులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

డ్రగ్స్ మారకద్రవ్యాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని గోపాలపురం ఇన్‌స్పెక్టర్ నరేశ్ సూచించారు. మంగళవారం వెస్లీ, పిజి,డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మారకద్రవ్యాలను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా మారకద్రవ్యాలు విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు వేదిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు సుబ్బారావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కార్డులను పోస్ట్ బాక్సులో వేస్తున్న ఉద్యమకారులు

**అల్వాల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార:**

ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరుతూ పోస్టు కార్డులు ఉద్యమాన్ని ఉద్యమకారులు మంగళవారం ప్రారంభించారు. అల్వాల్‌లోని జెఎసి దీక్షా శిబిరం వద్ద ఉద్యమకారులు ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పటోళ్ళ సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లలులో పోస్టు కార్డులు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం, బస్సుపాస్‌లు, స్వతంత్ర్య సమరయోదులకు ఇచ్చిన విధంగా రాష్ట్ర ఉద్యమకారులకు ప్రభుత్వం పరంగా ప్రయోజనాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన మాటను ఇకనైనా నిలుపుకోవాలని వారు కోరారు.

## సమ్మెకు సమాయత్తం కావాలి : టిజిఎస్ ఆర్టీసి జెఏసి పిలుపు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఆర్టీసి కార్మికులంతా సమ్మెకు సమాయత్తం కావాలని టిజిఎస్ఆర్‌టిసి జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుధ్గాల సురేష్, ఎస్.కమలాకర్ గౌడ్, ఎం.వెంకటి గౌడ్, సంపత్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని వివిధ డిపోలలో పర్యటించారు. రాణిగంజ్ డిపోను జేఏసీ నేతలు సందర్శించిన అనంతరం ప్రసంగించారు. ఎలక్ట్రిక్ బస్సులకు తాము వ్యతిరేకం కాదని, కాని యాజమాన్యం ఏకపక్షంగా ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చి, వారికి డిపోలన్నీ ధారాదత్తం చేస్తూ, ఆర్టీసీ యాజమాన్యమే పవర్ పాయింట్లను పెట్టి కోట్లాది రూపాయలు ఖర్చుపడుతోందన్నారు. ఆ బస్సులలో ప్రైవేట్ ఎంప్లాయిస్ చేత పని చేయిస్తూ ఉండటం వల్ల ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్లు ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉందన్నాడు. కావున ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసియే కొనాలని, వాటిని ఆర్టీసి ఉద్యోగులే ఆపరేట్ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని యూనియన్లు పనిగటుకుని సమ్మెకు వ్యతిరేకంగా పని చేస్తున్నవాళ్ళని పసిగట్టాలని, సమ్మెకు సమాయత్తం కావాలని అన్నారు. నిర్బందంగా పని చేస్తూ అధిక పనిభారాలతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కార్మికులంతా సమ్మె తప్ప మనకు మార్గం లేదని, కాబట్టి, మేనేజిమెంట్ చెబుతున్న కల్లబొల్లి మాటలు వినకుండా సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కార్మికులకి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి, కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలి, రెండు వేతన సవరణల్ని ఫిక్సేషన్ చేసి ఎరియర్లతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చేసి

కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న టిజిఎస్ఆర్‌టిసి జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి,

వారితో సమానంగా జీతభత్యాలు చెల్లించాలన్నారు. ఆర్టీసి ఉద్యోగులకు ఎంటిడబ్ల్యు యాక్ట్ ప్రకారంగా సిటీలో 7 గంటలు, జిల్లాలలో 8 గంటల డ్యూటీ విధానం ఉండాలి, అన్ని కేటగిరీలలో ప్రమోషన్లు ఇవ్వాలి, కొత్త రిక్రూట్మెంట్లు చేపట్టాలి. కార్మికులపై వేధింపులు ఆపాలి, కార్మికులకు నెలకు 3 లీవులు ఇవ్వాలి. మేనేజిమెంట్ పెట్టే ట్రైనింగ్ క్లాసులకు జెఏసి వ్యతిరేకం కాదని, సమ్మె విచ్ఛిన్నతకు చేసే ప్రయత్నాలను మానుకోవాలి, కార్మికులు జెఏసికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, జెఏసి ఎప్పుడు పిలిచినా సమ్మెకు సిద్ధంగా ఉండాలి. ఆర్టీసి ఉద్యోగులకు గత 10 ఏళ్ళ నుండి ఇవ్వవలసిన ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వాలి, రిటైరైన ఉద్యోగులకు సెటిల్మెంట్లు తక్షణమే ఇవ్వాలి. సిసిఎస్, ఎస్టిటి, ఎస్ఆర్బిఎస్, పిఎఫ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం, ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టాలి, జెఏసిని చర్చలకు పిలవాలని, సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాణిగంజ్ డిపో జెఏసి చైర్మన్ గా సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## క్యాన్సర్ల పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం..

**పంజగుట్ట, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**

మహిళలలో వచ్చే రొమ్ము క్యాన్సర్ తో పాటూ కడుపులోని పలు భాగాలకు వచ్చే క్యాన్సర్లు అత్యంత త్వరితగతిన ఎదుగడానికి కారణమయ్యేప్రొటీన్ కు సంబంధించిన టెస్టు పై బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ కు చెందిన లాబొరేటరీ మెడిసన్ విభాగం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, సాంప్రదాయ పద్ధతిలో జ్యోతి ప్రజ్వళన ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరములలో హాస్పిటల్ సాధించిన నైపుణ్యాన్ని, మెళుకువలను తోటి వైద్యులతో పంచుకోవడం కాకుండా భావి తరాల వారికి శిక్షణ అందించే కార్యక్రమాన్ని సంస్థ మొదటి నుండి కొనసాగిస్తోందని తెలిపారు. తద్వారా విజ్ఞానాన్ని ఇచ్చి పుచ్చుకోవడం జరిగి రోగులకు మరింత మేలు చేయడానికి, క్యాన్సర్ వ్యాధి కి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కలిగించడానికి వీలవుతుందని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని యువ వైద్యులు చక్కగా వినియోగించుకొని లబ్ది పొందాలని సూచించారు. ముందుగా కార్యక్రమం వివరాలను వెల్లడిస్తూ సుశీల కోదండపాణి, ఛీఫ్ పాథాలజిస్టు, మాట్లాడుతూ సాలిడ్ ట్యూమర్ల లలో టెస్టింగ్ చేయడం వలన ఏర్పడే ప్రయోజనాలను వివరించడమే కాకుండా పరీక్షకు సంబంధించిన మళుకువలు, ఫలితాలను విశ్లేషించే విధానాలు వంటి వాటిని ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యుల ద్వారా వివరించడం జరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డా. సావిత్రి కృష్ణమూర్తి, ప్రొఫెసర్ ఆఫ్ పాథాలజీ, యండి ఆండర్సన్ క్యాన్సర్ సెంటర్, హూస్టన్, అమెరికా తో పాటూ పలువురు సీనియర్ పాథాలజిస్టులు తమ తమ అనుభవాలను పంచుకోవడమే కాకుండా మెళుకవలను వివరించారు.

## టిడబ్ల్యూజెయు డైరీని ఆవిష్కరించిన సిఐ

**అల్వాల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

డైరీని ఆవిష్కరిస్తున్న సిఐ రాహుల్ దేవ్

మెడ్చేల్ మల్కాజిగిరి తెలంగాణా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ డైరీని అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ మంగళవారం ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్‌లో జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయులు సిఐని కలవడం జరిగింది. పోలీసులు, జర్నలిస్టులు ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తారని రాహాల్ దేశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలలో జర్నలిస్టులు మక్తాల రాములు, మదుసూదన్ రెడ్డి, ప్రసాద్, చంద్రశేఖర్ మల్లేష్, అమర్, నరేందర్ ర

## మల్కాజిగిరి ముస్లింలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : ఎమ్మెల్యే మర్రి

**మల్కాజిగిరి ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** సచివాలయంలో జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన రంజాన్ పై సమీక్ష సమావేశంలో మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని మసీదులకు సంబంధించిన సదర్లు(ప్రెసిడెంట్ )తో కలిసి మ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ నెలాఖరున ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేసే ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా మసీదుల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాటు చేయవలసిన సదుపాయాలు మరియు ఇతర అంశాల పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల కుటుంబాలు ఉపవాస దీక్షలు చేసే సమయంలో మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అధికారులు కృషి చేయాలని, శానిటేషన్ సిబ్బంది రంజాన్ మాసంలో ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కోరారు. పాత బస్తీ లో ఏర్పాటు చేసిన విధంగా రాత్రి సమయాల్లో షాపింగ్ కు మల్కాజిగిరిలో కూడా సముదాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ముస్లింల పక్షాన మాట్లాడడం చూసి ఎం.ఐ.ఎం తర్వాత ముస్లింల కోసం పోరాటం చేసే ఏకైక నాయకుడు మర్రి అని మజ్లిస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గ ముస్లిం పెద్దలు , మసీదుల సదర్లు పాల్గొన్నారు.

## గ్రౌండ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బి.కె.ఎస్. గ్రౌండ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రాగుల.

**వనస్థలిపురం. ఫిబ్రవరి.18.ప్రభాతవార్త**

వనస్థలిపురం డివిజన్ లోని భజరంగ్ క్రాంతి సంఘ్ గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి,సంక్షేమ సంఘం నాయకులతో కలిసి మంగళవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కె.ఎస్. గ్రౌండ్ లో మట్టి తో వాకింగ్ ట్రాక్,గ్రీనరీ, పూలమొక్కలు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి,పార్క్ ను ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎచ్.ఎమ్.డి. ఏ. అధికారి గోపి,కాలనీ అధ్యక్షుడు జగదీష్ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షుడు కల్వ బాలరాజ్ గుప్త, సాయి కిరణ్ గౌడ్, వీరప్ప,రాంరెడ్డి,రత్నాకర్,భాస్కర్ రావు నర్సింహారెడ్డి, వినయ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు: కళ్లెం నవజీవన్‌రెడ్డి

డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సత్యనగర్‌లో కొనసాగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆయన మంగళవారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... లెవెల్స్‌ను సరిచూసుకుంటూ, మ్యాన్‌హోళ్లను సరైన ప్రాంతాల్లో నిర్మిస్తూ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిచేయాలని సూచించారు. అనంతరం శుభోదయ కాలనీ, భూలక్ష్మి నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన ఆయన మ్యాన్‌హోళ్లలో చెత్తచెదారాలను నిండకుండా చూడాలన్నారు. మురుగునీరు రోడ్లపై చేరడంతో కాలనీవాసులు వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉందన్నారు. మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మురుగునీరు రోడ్లపై చేరకుండా చూడాలన్నారు. కార్యక్ర మంలో జలమండలి అధికారులు రాజు, వాహిని, కాలనీల ప్రతినిధులు శ్రీనివాస్, గఫార్, యాదయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కొప్పుల నర్సింహారెడ్డి

కాలనీవాసుల సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేనిపక్షంలో కాంట్రాక్టర్‌పై చర్యలకు సిఫారసు చేస్తానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి హయత్‌నగర్ ప్రాంతంలోని కొలను శివారెడ్డినగర్ కాలనీలో8.50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులతో మాట్లాడి అవసరమైన మేర నిధులను మంజూరు చేయించి కాలనీలో మిగిలిన డ్రైనేజీ, సీసీరోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్థంభాలను సైతం త్వరలోనే ఏర్పాటుచేసి కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తానన్నారు.

హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం మండలంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న యువజన కాంగ్రెస్ శిక్షణా శిబిరానికి హాజరైన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను భిట్‌కు స్వాగతం పలికిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి: చిత్రంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఉన్నారు. (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## దేశ క్రీడా అభివృద్ధిలో హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ కీలక పాత్ర

**-ప్రారంభమైన 2వ సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ -2025**
**- యువత క్రీడ రంగంలో రాణించాలి**
**-మంత్రి పోన్న ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**తుర్కయంజాల్ ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో 2వ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా - ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్‌జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ 2025 అట్టహాసంగా ప్రారంభమైంది. ఫిబ్రవరి 17 నుండి 20 వరకు జరగనున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ శివసేనా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ క్రీడా అభివృద్ధిలో హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లో ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో యువ క్రీడాకారులు పాల్గొనడం విశేషం. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సిద్ధమయ్యారు. టోర్నమెంట్ నిర్వహణకు తగిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను కనబరిచే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడా అభిమానులు టోర్నమెంట్‌ను విజయవంతం చేసేందుకు పూర్తి కృషి చేస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ భారత హ్యాండ్ బాల్ క్రీడా అభివృద్ధికి గొప్ప వేదిక అవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పూర్తి మద్దతు అందిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గారు తెలియజేశారు. తెలంగాణలో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మరిన్ని అంతర్జాతీయ స్థాయి క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పవన్ కుమార్, హైదరాబాద్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఉదయ్ చందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ మహాలక్ష్మీ, రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సోలిపురం వెంకట్రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ తిరుమల్ రెడ్డి, మెదక్ జిల్లా సెక్రటరీ విజయ్ కుమార్, సంజీవ్ కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన రీసర్వేలో బిసిల అస్తిత్వాన్ని కాపాడండి

**-బిసి కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్**

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కులగనున రీ సర్వేలో బీసీలు పాల్గొని కులాల అస్తిత్వాన్ని కాపాడాలని బీసీ కమిషన్ చైర్మన్ రాపోలు జయ ప్రకాష్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణలలో పలు ఆరోపణలు రావడంతో తిరిగి సర్వే చేపట్టడంతో రాపోలు జయప్రకాష్ మంగళవారం ఆర్కేపురం డివిజన్లో పలు కాలనీలలో పర్యటించి కులగణనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణనలో పాల్గొనని వారిని కలిసి ప్రభుత్వం రీసర్వే చేపట్టినందున గతంలో నమోదు చేసుకొని వారు ఈసారి తప్పనిసరిగా తమ పేర్లను కులాల వారిగా పేర్లను నమోదు చేసుకొని ప్రభుత్వానికి కుల సంఘాల అభివృద్ధికి సంక్షేమానికి దొహదపడాలన్నారు. కులగణన సర్వేపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని, కొంతమంది ఉద్దేశపూర్వకంగానే కుల సర్వేలో పాల్గొనలేదని తెలిపారు. ఇప్పటికైనా రీసర్వే లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కులగణన సర్వేను సమగ్రంగా చేయించేందుకు బీసీ కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అధికారులు ఇప్పటికైనా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు బండి మధుసూదన్ రావు, గట్ల రవీంద్ర, తల్లాటి రమేష్ నేత, ఎన్ఎస్ యుఐ శివ, ఏవి. రావు,ధనరాజ్ గౌడ్, గుండా నరసయ్య జల్లా జగన్నాథం దొర్నాల చంద్రమౌళి, దుర్గాప్రసాద్, ఆనంద్ కుమార్, ఇమ్రాన్, గర్దాస్ శ్రీశైలం, అసిస్టెంట్ బిసి డెవలప్ మెంట్ ఆఫీసర్స్ పి. రమేష్, ఎండి. ముజాహిద్దీన్ ఖాన్, వసతి గృహా సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాపోలు జయప్రకాష్‌ను సన్మానిస్తున్న పున్న గణేష్‌నేత

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో పోరుబాట పట్టిన బిజెపి

**-కాలనీవాసులతో కలిసి రోడ్డుపై బైఠాయింపు**
**-పరిష్కారం కాని నాలా, డ్రైనేజీ సమస్యలపై నిరసన**

బడంగ్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కాలనీల ప్రజలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కాలనీల దీర్ఘ కాల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ బిజెపి నేతలు పోరుబాట పట్టారు. కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న శివసాయినగర్‌లో ఓపెన్ నాలా, డ్రైనేజీ సమస్యను తీర్చడంలో గత రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన భాజపా శ్రేణులు కాలనీ సంక్షేమ సంఘాలు, మహిళలతో కలిసి కదం తొక్కారు. ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బిజెపి 1, 2 అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణా రెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బైఠాయించిన పార్టీ శ్రేణులు, కాలనీవాసులు ప్ల కార్డులు ప్రదర్శించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్, సింగిల్ విండో మాజీ ఛైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డిలు విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ మేరకు వారు కాలనీవాసులతో కలిసి రోడ్డుపై బైఠాయించి పాలకులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధుల వైఫల్యాలను తూర్పారబట్టారు.

**ఓట్లు కావాలి గానీ ప్రజా సమస్యలు పట్టవా? : అందెల**

ఎన్నికల సమయంలో ఓట్లపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు తీర్చడంలో మాత్రం లేదని అందెల శ్రీరాములు యాదవ్ ఘాటుగా విమర్శించారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసికి దగ్గరలో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక పన్నులు వసూలయ్యే ధనిక కార్పొరేషన్‌గా పేరున్న బడంగ్‌పేట్‌లో ప్రజల సమస్యలను తీర్చడంలో పాలకులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. స్థానిక శివసాయినగర్ కాలనీవాసులు గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ, ఓపెన్ నాలా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. కబ్జాకు గురైన నాలా వల్ల కలిగిన సమస్యను తీర్చడంలో కాలయాపన చేస్తున్నారనీ సాక్షాత్తు ఇరిగేషన్ అధికారులు నాలా ఆక్రమణలపై స్పష్టంగా మ్యాప్ ఇచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు నాలా ఆక్రమణలు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలనీ లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ పార్టీ నాయకులు, కాలనీవాసులతో కలిసి కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్‌కు ఒక వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడికుడ యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, తోట శ్రీధర్‌రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, పెత్తుల్ల పుల్లారెడ్డి, తోట ప్రతాప్‌రెడ్డి, గిరిరాజ్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నవారు శ్రీనివాస్‌రెడ్డి, కొంతం ప్రకాశ్‌రెడ్డి, చిత్రం శ్రీనివాస్, ఎండి నయీం, నిమ్మల రవికాంత్‌గౌడ్, కుంటి భాస్కర్ లతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆసరా కమిటీ సభ్యుల అనుభవాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కళ్లెం నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** యువతతో పోటీపడుతూ మేముసైతం సమాజానికి సేవచేయాలని పట్టుదలతో ముందుకు సాగుతున్న సీనియర్ సిటీజన్ ఫోరాన్ని (ఆసరాకమిటీ)ని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అభినందించారు. వినాయక్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన ఆసరా కమిటీ సర్కిల్-3 ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... ఇంతింతై వటు డింతై అన్నట్లుగా కొద్దిమందితో మొదలైన సీనియర్ సిటిజన్ ఫోరం అందరి సహకారంతో సమీప ప్రాంతాల వారికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కమిటీ అనుభవాన్ని నేటియువతరం వినియోగించుకో వాల న్నారు. సర్కిల్ ఆసరా కమిటీ భవన నిర్మాణం కోసం మల్కాజిగిరి ఎంపీ రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు వివరించారు. ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో నిధులను మంజూరు చేయించుకున్నా సరైన స్థలం అందుబాటులో లేక పనులు ప్రారంభం కాలేదన్నారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, గ్రామ పెద్దలు కళ్లెం శంకర్‌రెడ్డి, కళ్లెం చెన్నారెడ్డి, కళ్లెం రవీందర్‌రెడ్డి, బోడ బిక్షపతి, ఆసరా కమిటీ ప్రతినిధులు పాటి యాదిరెడ్డి పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**రామంతాపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ మరమ్మతులు చేపడు తున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ కె.లావ ణ్య తెలిపారు. 11 కెవి చర్చికాలనీ పీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, అదే విదం గా నెహ్రూనగర్, పోచమ్మ దేవాలయం, ఇందిరానగర్, సుప్రజ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు

## ముస్లిం స్మశానవాటికలో మౌలిక సదుపాయాలు : బన్నాల గీత

చిలుకానగర్‌లో ముస్లిం స్మశానవాటిక పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** చిలుకానగర్ ముస్లిం స్మశానవాటికలో మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ముస్లిం, మైనార్టీ స్మశానవాటికలో బండరాళ్ల తొలగింపు పనులను ఆమె పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బన్నాల గీత మాట్లాడుతూ ముస్లిం స్మశానవాటికలో స్థలం లేక ఇబ్బంది ఏర్పడిందని, పెద్ద పెద్ద బండరాళ్లు అడ్డుగా ఉన్నాయని, వీటిని తొలగించేందుకు ప్రత్యేకంగా పనులు చేపట్టినట్లు తెలిపారు. ముస్లిం స్మశానవాటికలో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, సంతోష్‌నాయక్, స్మశానవాటిక అధ్యక్షుడు అబ్బుబాయ్, సభ్యులు షఫీ, హనీఫ్, మహుమూద్, చోటేమియా, కాసీం పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లించని దుకాణాలు సీజ్

ఉప్పల్ ప్రధాన రహదారిలో ఆస్తి పన్ను చెల్లించని దుకాణాన్ని సీజ్ చేస్తున్న డిసి అంజనేయులు తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటి కమిషనర్ అంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ నుంచి నాగోల్ రహదారిలోని హైదరాబాద్ మార్బల్ దుకాణాన్ని పలువురు అధికారులతో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసి అంజనేయులు మాట్లాడుతూ హైదరాబాద్ మార్బల్ దుకాణం యజమాని రూ.38లక్షలు ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉందని, పలుమార్లు నోటీసులు జారీ చేసినా పట్టించుకోవడం లేదని, అందుకే దుకాణాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సంధ్య, పోచయ్య, నర్సింగ్‌రావు, బసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పరామర్శ

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డిలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డిలను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ భవన్ ఇంచార్జీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. బండారి వెంకట్‌రెడ్డి సతీమణి బండారి పద్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం వారి ఇంటికి చేరుకుని లక్ష్మారెడ్డి సోదరులను పరామర్శించారు. బండారి పద్మ మృతి బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌తో బిఆర్ఎస్ నేత నాగరాజు బేటి

మాజీ సిఎం కెసిఆర్‌తో బేటి అయిన ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పిల్లి నాగరాజు తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మాజీ సిఎం కెసిఆర్‌తో మంగళవారం ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పిల్లి నాగరాజు బేటి అయ్యారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో పలువురు పార్టీ నేతలతో కలిసి ఆయన మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసి ఉప్పల్ డివిజన్ సమస్యలను చర్చించారు. ఉప్పల్ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఇవ్వాలని కోరారు. పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మంచికంటి రాజవర్ధన్‌గుప్త, గొరిగె ఐలేష్, పంగ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమన్‌గల్ పట్టణంలో తలపెట్టిన ప్రతిష్టాత్మక రైతు మహాధర్నా కార్యక్రమానికి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మహేశ్వరం నియోజకవర్గంలోని శ్రీశైలం రహదారి తుక్కుగూడలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ అధ్యక్షునిగా కొత్త రవిగుప్త

రవిగుప్తను సన్మానిస్తున్న సభ్యులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా రవి గుప్త వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ అధ్యక్షునిగా కొత్త రవి గుప్త నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పేద ఆర్యవైశ్యుల బాధలు నాకు తెలుసని, పేద ఆర్యవైశ్యుల ఉన్నత చదువుల కోసం తన వంతు సహకారం అందిస్తామన్నారు. వైద్యం, వివాహం మరే ఏ ఇతర సమస్యలు తన దృష్టికి వస్తే పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల అధికారిగా మంచి కంటి రమేష్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగభూషణం గుప్తా, గౌరవ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల అశోక్ కుమార్ గుప్తా, కోశాధికారి ఉప్పల నగేష్ గుప్తా ముఖ్య సలహాదారుల సమక్షంలో ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు,నాగరాజు,పురుషోత్తం,ప్రవీణ్,